


ఇవాళ ౦ మలి ఏ రకం చీర కట్టుంది, ఎలా కట్టు ంది, అది ఎంత ఖరీదు వుంటుంది అని ఆపరేటల్, ఇందు దాకా అందరికీ అదే రోజా వారీ 'సమస్య' అయిపోయింది.

చీరలు 'సెంచరీలు' దాటి 'థౌజండ్స్'లోకి రావడంతో కోమలి నాలుగు గ్రాదెజ్ బీరువాలు కొనక తప్పలేదు. ఆ చీరలని సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధా తీసుకోకా తప్పలేదు. 'నాఫ్తలిన్ బాల్స్' బీరు ాలలో వేయడం, అప్పుడప్పుడు చీరలని తీసి దులిపి ండలో పెట్టడం, కొన్ని ఇంట్లోనే వుతికి స్వయంగా ్రీ చేయడం, మరి కొన్నిటిని డ్రై క్లీనింగ్‌కి ేయడం, ఎంత గ్రాదేజ్ బీరువా అయినా ఏమర ాటుగా వున్నప్పుడు ఎలకలు దూరకుండా ఒక కంట ి పెట్టడం.... అలా తన టైంని చీరలకే నియోగించవలసి రావడంతో ముప్పయి ఏళ్లకే కోమలి క్కి శల్యమైపోవడం ప్రారంభించింది. చీరలు మయిపోతాయో అని బెంగతో కోమలి తిండి వడం మానేసింది. కోమలికి నిద్రపట్టడం మానేసింది. కళ్ల క్రింద నల్లచారలు, తలలో తెల్ల వెంట్రుకలు కనిపించడం ప్రారంభించాయి. ముప్పయి ఏళ్లకే కోమలి ఉద్యోగం నుంచి రిటైర్ అయిపోవలసి వచ్చింది - మరి ఆ ఉద్యోగం అటు వంటిది.

అయినా చీరల మీద కోమలికి మమకారం చావ లేదు. ఆ మమకారం చావకుండానే పాపం కోమలి చనిపోయింది.

అప్పటికే కోమలి విల్లురాసి వుంచింది. తన స్థిర చరాస్తులని ఒక అనాధాశ్రమానికి రాసింది. పన్నెండువందల అరవై మూడు చీరలని (ఇవి ప్రత్యేక ఆస్తులు) అందంగా వుండి, చీరలు కొనుక్కో దానికి ఆర్థిక స్తోమతలేని యువతులకు రెండుకి తగ్గకుండా నాలుగుకి మించకుండా పంచిపెట్టమని కోరింది!

తాజీ ప్రసాద్



## శాంతి భద్రతలు

నెహ్రూజీకి ప్రజలంటే పంచ ప్రాణాలు. వాళ్ళతో కలిసిమెలిసి వుండటం అంటే అతనికెంతో సరదా. ఒక బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు గుమిగూడి వుండగా నెహ్రూజీ వేదిక నుండి దిగివచ్చి వాళ్ళతో తిరుగుతూ మాట్లాడటం మొదలెట్టాడు. ప్రజలంతా తోసుకొని వచ్చి నెహ్రూజీని చుట్టు ముట్టారు. పోలీసులు వాళ్ళని వెనక్కి తోయటం, ప్రజలు ప్రతిఘటించడంతో పెద్ద గందరగోళం మొదలయింది.

అప్పుడు నెహ్రూజీ ఆ రాష్ట్ర హోం మంత్రితో- "శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాసేపు మీ పోలీసులను బైటకి దూరంగా పంపిస్తే బాగుంటుం దేమో!" అని అనడంతో రాష్ట్ర హోం మంత్రి, పోలీసు ఉన్నతాధికారులు, చుట్టూ వున్న ప్రజలు విరగబడి నవ్వారు.

— కోలార్ కృష్ణ అయ్యర్

## వాడు

నీ గుండె లోతుల్లోకి
అ మ్మా! అంటూ ప్రవేశించి
నీ రక్తాన్ని తాగి
ఆయుష్షు పెంచుకుంటాడు.
నీ కొంగు చాటునే
దశాబ్దాలపాటు
పగళ్ళూ రాత్రుళ్లూ దాక్కున్నవాడు
ఎ చిన్ని ప్రపంచాన్ని బద్దలు చేసుక
భూ మీద పడ్డాడో
ఏ రక్తపు ఏరులు పారించి
కళ్ళు తెరిచాడో
ఆ చిన్ని ప్రపంచాన్ని తిమిరంలో
కలిపేస్తాడు.
ఆ రక్తంతో అనుబంధం చంపేస్తాడు.
అవును
వాడి నాన్న పెళ్ళానివి నువ్వు

—"నిశి"




"నీకీ మధ్య సినిమాలు షికార్లు ఎక్కువై పోతున్నాయి. పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి, జాగ్రత్తగా చదువు. ఏం నీకే! వినపడుతుందా" గద్దించాడు శంకర్రావు.

అలాగే అన్నట్లు తలవూపాడు ప్రసాదు. "నీ గారాబమే వాణ్ణి అలా తయారు చేసింది" అని భార్యను కసిరి, "ఒరేయి ఇవాళ కనీసం పది గంటల వరకైనా చదవాలి" అని ప్రసాదుతో చెప్పి చెప్పులేసుకుని బయటకు వెళ్లాడు.

తండ్రి అటు వెళ్లగానే తల్లి పక్కకు చేరి గునుస్తూ 'పరీక్షలు వస్తున్నాయిగా మళ్లీ పరీక్షలు అయ్యేవరకు సినిమాకు వెళ్లను" అని బతిమాలు కున్నాడు. "మధ్యలో మీ నాన్నగారు వస్తే..." సందేహం వెల్లడి చేసింది ఆ ఇల్లాలు. "నాన్నగారు ఎవరి పెళ్లికో వెళ్లాలని భోజనానికి రానని నీతో చెప్పారు కదా" ఇంక. ఇప్పుడిప్పుడే రారన్న ధోరణిలో చెప్పాడు ప్రసాదు.

"సరే అయితే ఇదే పరిక్షలయ్యే లోపల ఆఖరి సినిమా! జ్ఞాపకం వుంచుకో. రేపటి నుంచి బాగా, చదవాలి" గుర్తు చేస్తూ అన్నది. అలాగే అంటూ తన స్నేహితుడు ప్రభాకరు కొరకు పరుగెట్టాడు.

ఇద్దరూ కలిసి సినిమాహాల్లో ప్రవేశించారు. అప్పటికే న్యూస్ రీలు ప్రారంభించడం వల్ల హాలంతా చీకటిగా వుంది. రెండు సీట్లు చూసుకుని ఇద్దరు స్నేహితులు కూర్చున్నారు. సినిమా ఆసక్తిదాయకంగా వుండడంతో దీక్షగా చూడడంలో లీనమయ్యాడు ప్రసాదు.

విశ్రాంతి అన్న అక్షరాలు తెరపై పడి లైట్లు వెలిగాయి. బయటకు వెళ్దాం అనే వుద్దేశ్యంతో పైకి లేచి ప్రక్కకు చూసిన ప్రసాదు విద్యుత్ ఘాతం తగిలిన వాడిలా బిగుసుకు పోయాడు. కారణం ప్రక్క సీట్లో ఎవరితోనో సినిమాకు వచ్చి తన వైపే చూస్తున్న తండ్రి!

— పెన్మెత్స శ్రీకాంత్ రాజు